# రిటైరవుతున్నవ్.. మరి ఏం లేదా?

- జ్వరం వచ్చిందా.. తాగి పన్నవా?
- ఆర్టీసీ మెకానిక్ డిప్యూటీ సూపరింటెండెంట్ వేధింపులు
- ఎవరికీ చెప్పకోలేక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 18 : ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని డిప్యూటీ సూపరింటెండెంట్ మెకానిక్ వేధింపులు చెప్పుకోలేని విధంగా ఉన్నాయని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగులను దుర్భాషలాడడం.. వేరే షిఫ్ట్‌లో ఉన్నవాళ్లు సైతం తనకు చెప్పే వారాంతపు సెలవు లేదా లీవ్ తీసుకోవాలని అని హుకుం జారీ చేస్తున్నట్లు వాపోయారు. జ్వరంతో డ్యూటీకి రాకుంటే.. 'తాగి ఇంటి దగ్గర పడుకున్నవా?' అంటున్నారని, కామెంట్ చేయడం పద్ధతి కాదు అని అంటే ఆప్ట్రాల్ మీరెంత అని హేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైఅధికారితో కుమ్మక్కై డ్రైవర్లను ఇబ్బంది పెట్టడం, చిన్నచిన్న డ్యామేజీలకు డబ్బులు వసూలు చేయడం.. ఇటీవల ఒక ఖరీదైన ఓ బస్సుడ్రైవర్ బయట డ్యామేజ్ చేయగా, సదరు డ్రైవర్‌తో బేరసారాలు ఆడి అది డిపో లోపలే జరిగిందని సృష్టించినట్లు వాపోయారు. నాటుకోళ్లు, మాంసం, తలకాయ లాంటివి తెమ్మని ఇండైరెక్ట్‌గా చెప్పడం, లేకపోతే పనిదగ్గర ఇబ్బంది పెట్టడం, 58ఏళ్లు నిండిన వాళ్లతో 'రిటైర్ అవుతున్నవ్.. మరి ఏం లేదా?' అని అడగడం.. ఎవరైనా మెకానిక్ ఇల్లు కట్టుకుంటే నీకేంటి అంటూ హేళన చేయడం, మెకానిక్‌లు ప్రశ్నిస్తే అతడి అసిస్టెంట్‌ను మార్చడం, వారాంతపు సెలవును మార్చడం, ఉదయం డ్యూటీ చేసేవారిని నైట్‌షిఫ్ట్‌కు, నైట్ చేసే వారిని డే షిఫ్ట్‌కు, తనకు సకల మర్యాదలు చేసేవాళ్లకు లైట్‌వర్క్ డ్యూటీలు ఇవ్వడం, లీవులు అవసరమైతే సీ-ఆఫ్‌లు ఇవ్వడం, కాంట్రాక్టు సిబ్బందిని ఇబ్బందిపెట్టి పైశాచిక ఆనందం పొందడం, అసిస్టెంట్ డిపో క్లర్క్‌ను సైతం తనకు తెలియకుండా 'టీ'కి గానీ లంచ్‌గానీ వెళ్లకూడదని రుబాబు చేస్తున్నాడని చెప్పారు. తను చేసే ప్రస్తుత డిపోలో స్వీపర్లతో ద్వంద్వ అర్థాలతో మాట్లాడడం.. వారు ఎవరికీ చెప్పుకోలేక కన్నీరుపెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇదంతా ప్రాంతీయ కార్యాలయానికి కూతవేటులో జరుగుతున్నా ఏ అధికారికీ తెలియకపోవడం గమనార్హం. అతడు గతంలో పనిచేసిన రూరల్ డిపో నుంచి బదిలీ అయినప్పుడు అక్కడి గ్యారేజీ సిబ్బంది సంబురాలు జరుపుకున్నారంటే సదరు డిప్యూటీ సూపరింటెండెంట్ మెకానిక్ పనితీరుకు నిదర్శనం.

## బాధిత కుటుంబానికి ఉద్యోగుల సాయం

వరంగల్, సెప్టెంబర్ 18 : ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ కుమార్ కుటుంబానికి ఉద్యోగులు అండగా నిలిచారు. రెండు నెలల కిత్రం సంజీవ్ కుమార్ అనారోగ్యంతో మరణించారు. రాష్ట్ర వ్యాప్తంగా టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగులు తమ జీతం నుంచి రూ. 5 లక్షలు వసూలు చేసి బుధవారం హైదరాబాద్‌లో సంజీవ్‌కుమార్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకటరామ్‌రెడ్డి, టీజీవో మాజీ అధ్యక్షులు గోనె మోహన్‌రావు, ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లింగయ్య, కో చైర్మన్ అంజిరెడ్డి, విజయకుమార్, వెంకటరామిరెడ్డి, నరసింహాచారి, శ్రీనివాసరావు, జగన్, కృష్ణ, రేణుక పాల్గొన్నారు.

## నేటి నుంచి వందే భారత్ రైలు

కాజీపేట, సెప్టెంబర్ 18 : కాజీపేట రైల్వే స్టేషన్ మీదుగా గురువారం నుంచి నాగపూర్-సికింద్రాబాద్-నాగపూర్ మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే సీనీఎం సజ్జల్‌లాల్ తెలిపారు. వందే భారత్ రైలు నాగపూర్‌లో ఉదయం 5 గంటలకు బయల్దేరి 10.04గంటలకు కాజీపేటకు, మధ్యాహ్నం 12.15గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుందన్నారు. తిరిగి అదే రైలు సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి కాజీపేటకు మధ్యాహ్నం 2.20 గంటలకు, రాత్రి 8.20 గంటలకు నాగపూర్ చేరుకుంటుందని తెలిపారు. వారంలో ఆరు రోజుల పాటు ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నడుస్తుందన్నారు.

## కాజీపేట రైల్వే స్టేషన్‌లో సీసీఎం తనిఖీలు

కాజీపేట, సెప్టెంబర్ 18 : కాజీపేట రైల్వే స్టేషన్లో రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజర్ (సీసీఎం) సాంబశివరావు, అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. రైల్వే పార్సిల్, టికెట్, రిజర్వేషన్ బుకింగ్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఆయన వెంట సీనియర్ డిప్యూటీ కమర్షియల్ మేనేజర్ విశాల్ రాజ్యం, సీసీఐ సజ్జల్‌లాల్ ఉన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 : భీమదేవరపల్లి సబ్‌డివిజన్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సదస్సు జరగనున్నట్లు ట్రాన్స్‌కో ముల్కనూరు ఏఈ లక్ష్మణ్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసుల మంజూరు తదితరాలపై సదస్సులో అర్జీ పెట్టుకోవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ సదస్సు జరుగుతుందని తెలిపారు.

# విధి నిర్వహణలో జవాబుదారీతనం అవసరం

**గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమీక్షలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, సెప్టెంబర్ 18 : విధి నిర్వహణలో అధికారులతో పాటు సిబ్బందికి జవాబుదారీతనం అవసరమని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలపై పూర్తి స్థాయి నివేదిక అందజేయాలన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పార్కులు, ప్రభుత్వ ఆస్తుల సమాచారంతోపాటు పక్కా, బీపీఎల్ గృహాలపై క్షేత్రస్థాయిలో సర్వేచేసి వివరాలు వెల్లడించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై ఇన్‌చార్జి సిటీప్లానర్‌ను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి ఫీజులు నిర్దేశించి చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై అవగాహన ఉండాలన్నారు. ప్రకటన బోర్డుల రెన్యూవల్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు గ్రీవెన్స్‌లో అధికంగా వస్తున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. మళ్లీ ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఏసీపీలు శ్రీనివాస్‌రెడ్డి, టీపీఎస్‌లు అనిల్, రజిత, రోజారెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జీపీ ఓటరు జాబితా ప్రచురణ

**అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి**

పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

వరంగల్, సెప్టెంబర్ 18 : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా సిద్ధమైందని, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురించామని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా ప్రచురణ నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గురువారం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, ఓటర్ల తుది జాబితా రూపకల్పనకు పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు హనుమకొండ, పరకాల పరిధిలో 210 గ్రామ పంచాయతీలు, 1,986 వార్డులు ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీల్లో 3,65,828 మంది ఓటర్లు ఉన్నారని, తుది ఓటరు జాబితా ఈ నెల 28న ప్రచురితం అవుతుందన్నారు. డీఎల్‌పీవోలు గంగాభవానీ, షర్ఫుద్దీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్యాంసుందర్, నిశాంత్, రజినీకాంత్, ఎండీ నేహల్, ప్రవీణ్‌కుమార్, మణి, లక్ష్మణ్, రవి, సయ్యద్ ఫైజుల్లా, తిరుపతి పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఎంపీడీవో

పరకాల, సెప్టెంబర్ 18 : పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా పోచారం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పలువురు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, బాలలను సంపూర్ణ ఆరోగ్యంగా పెంచాలని అందుకు పిల్లకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పుణ్యవతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏపీవో ఇందిర పాల్గొన్నారు.

## మరిచిపోయిన పర్సు అందజేత

నగదు, పర్సు అందిస్తున్న రిజ్వాన్ రాజా

పరకాల, సెప్టెంబర్ 18 : మహిళ తన పర్సును మర్చిపోగా షాప్ నిర్వాహకుడు ఆ పర్సును సదరు మహిళకు అప్పగించాడు. మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన మహిళ మూడు రోజుల క్రితం పరకాలలోని ఓ బేకరీలో బ్రెడ్ కొనేందుకు వచ్చి తన పర్సును అక్కడే మరిచిపోయింది. గమనించిన బేకరీ నిర్వాహకుడు నిర్వాహకుడు జాఫర్ రిజ్వీ పర్సును పరిశీలించగా రూ.8,500తో పాటు ఆధార్ కార్డు ఉంది. ఆధార్ సహాయంతో ఆ మహిళ ఇంటికి వెళ్లి నగదు, పర్సును అందించాడు.

## జడ్పీ సీఈవో సందర్శన

వంగరలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో విద్యాలత

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 : మండలంలోని ముల్కనూరు, వంగర గ్రామాలను బుధవారం హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత సందర్శించారు. గ్రామాల్లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను పరిశీలించారు. వీధుల్లో పారిశుధ్య పనులను గురించి పంచాయతీ కార్యదర్శులు గుడికందుల మధు, జంగం పూర్ణచందర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపీవో నాగరాజు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య

రాజమొగిలి (ఫైల్)

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 18 : మండలంలోని దామెర గ్రామానికి చెందిన పాటి రాజమొగిలి(48) కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజమొగిలి 2 సంవత్సరాల నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నాడు. దీని కోసం పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాజమొగిలి ఈ నెల 17న తాను కౌలుకు చేసే పత్తి చేను వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. సాయం త్రం అయినప్పటికీ రాజమొగిలి ఇంటికి రాకపోవడంతో పత్తి చేను వద్దకు వెళ్లి చూడగా పడిపోయి ఉన్నాడు. వెంటనే అతడిని 108 వాహనంలో చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## వరంగల్ క్రైం ఏసీపీ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న బోజరాజు

సుబేదారి, సెప్టెంబర్ 18 : వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైం విభాగం ఏసీపీగా ఎం భోజరాజు బుధవారం మట్టెవాడ సీసీఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. భోజరాజు ఇంతకు ముందు వరంగల్ ట్రాఫిక్ ఏసీపీగా పనిచేశారు. ఖమ్మం క్రైం ఏసీపీగా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. కాగా, భోజరాజు సీపీ అంబర్ కిశోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ధర్మసాగర్ పీహెచ్‌సీ పరిశీలన

రికార్డులను పరిశీలిస్తున్న వైద్యాధికారి డేవిడ్

ధర్మసాగర్, సెప్టెంబర్ 18 : ధర్మసాగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రం, మండలంలోని పలు సబ్ సెంటర్లను రాష్ట్ర ఇమ్యూనైజేషన్ పరిశీలన అధికారి డాక్టర్ డేవిడ్ బుధవారం సందర్శించారు. 0-5సంవత్సరాల వరకు పిల్లలకు ఇచ్చే టీకాల వివరాలను పీహెచ్‌సీ డాక్టర్ గోపీనాథ్, సెంటర్ల ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా నెల నెలా, 5 నెలల నుంచి 15 నెలల వరకు విధిగా పిల్లలకు టీకాలు వేయాలని సూచించారు. ఇప్పటి వరకు వేసిన టీకాల రికార్డులను పరిశీలించారు. అన్ని రకాల రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు.

## లో వోల్టేజీ సమస్య పరిష్కరించండి

- ఏడాదైనా డీటీఆర్‌ను తీసుకురాని అధికారులు!
- లో వోల్టేజీతో కాలిపోతున్న టీవీలు, ఫ్రీజ్‌లు

ముదిరాజ్ కాలనీలో లోవోల్టేజీతో తక్కువ వెలుగునిస్తున్న బల్బ్

ఐనవోలు, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని ముదిరాజ్, విశ్వబ్రాహ్మణ కాలనీ వాసులు లోవోల్టేజీ సమస్యతో ఏడాదిగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రెండు కాలనీల్లో సుమారు 180 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీలకు 63 కేవీ డీటీఆర్ మాత్రమే ఉంది. దీంతో లోవోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం హయంలో లోవోల్టేజీ సమస్య గురించి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తే 100 కేవీ డీటీఆర్ మంజూరు చేశారు. కానీ ఏడాది కాలంగా జిల్లా కేంద్రంలో ఉన్న డీటీఆర్‌ను మండల కేంద్రానికి తరలించడంలో విద్యుత్ అధికారులు అలసత్వం వహిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్త చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Siddamalla Soujanya, W/o: Raju, Age: 36 years, Occ: House hold, R/o: H.No. 2-29/1, Kothakonda village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the House with open place admeasuring to an House number 2-29/1 (Assessment No. 285), admeasuring to an extent of 227.77 Square yards or 190.44 Square meters, Tin sheet house plinth area 100.00 Square feets, within the boundaries
North: Plot of Chityala Chinna Venkataiah
South: House of Varikala Prabhakar
East: Earthen Road
West: Plot of Siddamalla Saraiah
is situated at Kothakonda village Bheemadevarapally mandal of Hanamakonda dist
Date: 18-09-2024
Sd/- G. LAXMANA MURTHY, Advocate
Huzurabad. Cell No. 94403 69866

## ఎంపీపీఎస్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

వృక్షరూపంలో విద్యార్థుల మానవహారం

ఆత్మకూరు, సెప్టెంబర్ 18 : పాఠశాల పరిసరాల్లో విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఎంపీపీఎస్ ఆత్మకూరు (గొల్లవాడ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అన్నారు. బుధవారం ఎంపీపీఎస్‌లో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రత-పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో వృక్ష రూపంలో మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో స్వచ్ఛతాహీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, నరిసింహస్వామి, పుష్పలత పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

**కుట్టుమిషన్‌ల పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

మహిళలకు కుట్టుమిషన్‌లు, సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, సెప్టెంబర్ 18 : మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సంయుక్తంగా మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో మహిళలకు సర్టిఫికెట్స్, కుట్టు మిషన్లను ఎమ్మెల్యే గండ్ర పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళలు తలచుకుంటే అన్నిరంగాల్లో రాణిస్తారన్నారు. స్వయంశక్తి సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, ఏవో గంగాజమున, ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, మాజీ జడ్పీటీసీ చల్ల చక్రపాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్, ప్రజ్వల్ బాధ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

CHANGE OF NAME

I, the undersigned KATTEKOLA VENKATRAMA RAO (New Name) Previously called KATTEKOLA VENKATRAM RAO (Old Name) and Residing at H.No. 2-12-294/1, Vidyaranyapuri, Opp: KUC 2nd Gate, Hanumakonda Dist.-506009, T.S., India Solemnly declare.

CHANGE OF NAME

I, ABDUL MASOOD MOHD S/o ABDUL HUSSAIN (New Name) previously called ABDUL MASOOD S/o ABDUL HUSSAIN (Old Name) and Residing at H.No. 15-2-368, Rangampeta, Warangal District-506 007, T.S., India, and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# యథేచ్ఛగా వరద కాల్వ కబ్జా

*చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం*

కబ్జాకు గురైన వరద కాల్వలో రాళ్ల నిర్మాణం

దామెర, సెప్టెంబర్ 18 : వరంగల్-భూపాలపట్నం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న దామెర శివారులో వరద కాల్వ కబ్జాకు గురైంది. వర్షాకాలంలో ఎగువ నుంచి వచ్చే వరదనీరు వెళ్లే కాల్వను కొందరు కబ్జా చేయడంతో ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరదనీరు దిగువ ప్రాంతాలకు వెళ్లకుండా పత్తి పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరానికి కూతవేటు దూరంలో జాతీయ రహదారికి సమీపంలో ఉండడంతో ఈ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూముల ధర ఎకరాకు రూ.4కోట్ల నుంచి రూ.6కోట్లు పలుకుతోంది. ఆరెపల్లి ప్రతిమ క్యాన్సర్ ఆస్పత్రి నుంచి దామెర ప్రధాన మార్గ మధ్యలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న కల్వర్టు గుండా వెళ్లే వరద కాల్వను ఓ దళారి ఏకంగా అరకిలోమీటర్ వరకు ఇటీవల కబ్జా చేసి రాళ్లతో కాల్వను నిర్మించాడని రైతులు పేర్కొంటున్నారు. గతంలో వరదకాల్వ సుమారు 15ఫీట్ల వెడల్పుతో ఉండేదని, ఇప్పుడు మూడు ఫీట్లు కూడా లేదని, దీని వల్ల వరద సరిగా వెళ్లడం లేదని రైతులు చెబుతున్నారు. కాల్వను కబ్జాచేసిన దళారులు ఓ అక్రమ వెంచర్ కోసం రోడ్డును నిర్మించడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, చిన్ననీటి పారుదల, పంచాయతీరాజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అర్హులందరికీ దళితబంధు వర్తింపజేయాలి

దామెర, సెప్టెంబర్ 18 : దళితబంధు పథకాన్ని అర్హులందరికీ వర్తింపజేయాలని మాజీ ఎంపీపీ కాగితాల శంకర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో దళితబంధు రెండో విడుత యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో డీప్యూటీ సీఎం బట్టివిక్రమార్క పాల్గొని అర్హులకు మంజూరు చేయడాన్ని దళితులందరూ స్వాగతిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షా 30వేల మంది లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకుని ఆదుకోవాలని కోరారు.


వానలతో పత్తి చేనులో భారీగా పెరిగిన గడ్డి

# పత్తి రైతు పరేషాన్!

- వానలతో నల్లబడ్డ పత్తి చేలు
- రాలిపోయిన పూత, కాత
- అదనపు ఖర్చులతో ఆగమాగం

శాయంపేట, సెప్టెంబర్ 18 : పత్తి రైతు పరేషాన్ అవుతున్నాడు. ప్రకృతి విపత్తులతో కాలం కలిసిరావడం లేదు. కొన్నేండ్లుగా పత్తి రైతులు నష్టాలను అనుభవిస్తున్నారు. ఈ సీజన్‌లో ఎడతెరిపి లేకుండా కురిసిన వానలతో పత్తి పంటలు దెబ్బతిన్నాయి. మండల పరిధిలో అత్యధికంగా పత్తినే సాగు చేస్తున్నారు. 9వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఇటీవల పది రోజుల పాటు తెరిపిలేకుండా కురిసిన వర్షాలతో వేలాది ఎకరాల్లో పత్తి దెబ్బతిన్నది. శాయంపేట, ఆరెపల్లి, మైలారం, పత్తిపాక, గట్లకానిపర్తి, సూరంపేట, కొప్పుల, జోగంపల్లి, నర్సింహులపల్లి తదితర గ్రామాల్లో పత్తి నల్లబడిందని చెప్పారు. ఆకులు మాడిపోయి పంట ఎదుగుదల లేకుండా పోయింది. పెరిగిన పత్తి ఆకులు, కాత రాలిపోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి చేలంతా విపరీతమైన గడ్డి పెరిగింది. వానలు తగ్గడం ఎండలు కొడుతుండడంతో పత్తిని కాపాడుకునేందుకు రైతులు పాట్లు పడుతున్నారు. గడ్డి మందును కొడుతున్నారు. కాత, పూత రాలడంతో దిగుబడి వస్తుందా అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే రూ.40వేలకుపైగా ఖర్చు చేశామని, కానీ వానలతో వరద వచ్చి మేట పెట్టిందని తెలిపారు. పంటకు రక్షించుకునేందుకు మందును స్ప్రే చేస్తున్నామని ఆవేదన చెందారు. మళ్లీ వానలు పడితే పంట దక్కదని బోరుమన్నారు. ఎకరానికి రూ.30వేలకుపైగా ఖర్చు చేసిన రైతులు వరుణుడి ఆగ్రహంతో తెల్ల బంగారమనుకున్న పత్తి నల్లబడి చేతికందకుండా పోతుందా? అన్నభయంతో మళ్లీ వేలాది రూపాయలు అదనంగా ఖర్చు చేస్తున్నారు.

# వైద్యం వికటించి మహిళ మృతి

**కుటుంబసభ్యుల ఆందోళన**